


› 11


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శనివారం SATURDAY 15.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 251 ‖ వెల (Price) రూ.6.50

తదియ

శనివారం, సూర్యోదయం: 6-43, సూర్యాస్తమయం: 6-18. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: తదియ రాత్రి 11-52 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి రాత్రి 1-39 వరకు. వర్జ్యం: ఉదయం 7-06 నుంచి ఉదయం 8-52 వరకు. రాహుకాలం: ఉదయం 9-36 నుంచి ఉదయం 11-03 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-43 నుంచి ఉదయం 8-16 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-42 నుంచి రాత్రి 7-28 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


ఇదీ నేటి తెలంగాణ



## బిల్లులు ఇవ్వలేదని పంచాయతీకి తాళం

### వాటర్ ట్యాంక్ ఎక్కి మాజీ సర్పంచ్ నిరసన

నడికూడ, ఫిబ్రవరి 14 : పెండింగ్ బిల్లుల కోసం హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో నడికూడ గ్రామ పంచాయతీ కార్యాలయం, భోజనశాలకు శుక్రవారం గ్రామ మాజీ సర్పంచ్, ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత ఊర రవీందర్‌రావు తాళం వేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆత్మహత్యకు పాల్పడుతానని హెచ్చరిస్తూ వాటర్ ట్యాంకు ఎక్కారు. గ్రామాభివృద్ధికి మొత్తం 51.50 లక్షల వరకు అప్పుతెచ్చి ఖర్చుచేశానని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 14 నెలల నుంచి పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్నదని మండిపడ్డారు. అప్పులు ఇచ్చినవారు ఒత్తిడి చేస్తున్నారని, తన కుటుంబం మొత్తం రోడ్డున పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. సర్కారు బిల్లులివ్వకపోతే తమకు ఆత్మహత్యే శరణ్యమని వాపోయారు.



## పన్నులు కట్టలేదని స్టార్టర్లు ఎత్తుకెళ్లారు!

### పంటలు ఎండుతున్నా రైతులకు తప్పని వేధింపులు

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 14: బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2018లో నీటి తీరువాను రద్దు చేయగా.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దానిపేరుతో రైతులను వేధిస్తున్నది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం లింగాల గ్రామం చుట్టుపక్కల నాగార్జున సాగర్ ఎడమ కాల్వ కింద ఎల్-27 మహాత్మాగాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 10 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతున్నది. రైతులు లిఫ్ట్ కాల్వలకు మోటర్లు వేసుకుని పంటలు సాగు చేస్తున్నారు. నీటి పన్ను కట్టలేదని శుక్రవారం లింగాల గ్రామంలో ఆరుగురు రైతులకు చెందిన మోటర్ స్టార్టర్ పెట్టెలను లష్కర్లు తీసుకెళ్లారు. భూములు నెర్రెలు పట్టి పొలాలు ఎండిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో స్టార్టర్లు తీసుకుపోవడం ఏమిటని రైతులు మండిపడుతున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ సొంత జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి నెలకొనడం గమనార్హం.

# 'అసైన్డ్'కు ఎసరు!

### పేదలకు గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములపై రేవంత్ సర్కార్ కన్ను

## దళితులు, గిరిజనులే సమిధలు

లగచర్ల (దుద్యాల) ఇండస్ట్రియల్ కారిడార్ 1500 ఎకరాలు

గిరిజనులు, దళితుల భూములే అత్యధికం

తిమ్మాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్క్ 567 ఎకరాలు

ఇందులో మొత్తం దళితుల భూములే

మంచిర్యాలలో పారిశ్రామికవాడ 276 ఎకరాలు

ఇందులోనూ దళితుల భూములే ఎక్కువ

భీమారం మండలం సూరమ్మ చెరువు కుడికాలువ, పలిమెలలో సిమెంట్ కంపెనీకి సేకరించేవాటిలోనూ అసైన్డ్ భూములే ఉన్నాయి.

సిద్దిపేట జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్ 124 ఎకరాలు

హుస్నాబాద్, అక్కన్నపేటల్లో రైతుల నుంచి భూముల సేకరణ



- బడుగు జీవుల భూములే లక్ష్యంగా ప్రాజెక్టులు
- నిధులు వెచ్చించలేక పేదల బతుకులు పణంగా..
- బడావ్యాపారుల ప్రయోజనాలకే సర్కార్ పెద్దపీట
- నిన్న లగచర్ల.. మంచిర్యాల.. తిమ్మాపూర్.. నేడు రంగారెడ్డి, సిద్దిపేట జిల్లా భూములకు పొగ
- గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లు.. పారిశ్రామిక వాడలు
- నోటిఫికేషన్ల జారీ.. పేదల భూములే ఎక్కువ
- పెద్దల భూముల జోలికి వెళ్లని కాంగ్రెస్ ప్రభుత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): నిరుపేదల జీవనోపాధి కోసం ప్రభుత్వాలు గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములపై కాంగ్రెస్ సర్కార్ కన్నేసినట్టు స్పష్టమవుతున్నది. ఏడాది పాలనలో ప్రాజెక్టుల పేరుతో ఇచ్చిన భూ సేకరణ నోటిఫికేషన్లను పరిశీలిస్తే.. దళిత, గిరిజనుల భూములే ఎక్కువగా ఉన్నాయి. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం లగచర్ల, దుద్యాలతో పాటు రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ పారిశ్రామికవాడ, రంగారెడ్డి జిల్లాలో వేస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే.. ఇలా రోడ్లు, పరిశ్రమల పేరుతో ప్రభుత్వం ఎక్కడ భూసేరణ చేపడుతున్నా ఎక్కువగా అసైన్డ్ భూములనే లక్ష్యంగా చేసుకుంటున్నది. పట్టా భూ ములకు నష్టపరిహారం ఇచ్చేందుకు డబ్బు వెచ్చించకలేక.. అసైన్డ్ పట్టాదారులంతా పేదలే కావడంతో వారి నుంచి నయానో, భయానో భూములను గుంజుకోవడం సులభమన్నట్టుగా వ్యవహరిస్తున్నది. లగచర్ల, మంచిర్యాల, తిమ్మాపూర్, యాచారం, కడ్తాల్, అమనగల్లు, భూపాలపల్లిలోని పలిమెల తదితర ప్రాంతాల్లో చేపట్టిన భూ సేకరణలో ఇదే విధానం బయటపడింది. తాజాగా రంగారెడ్డి జిల్లా యాచా రం, కడ్తాల్, అమనగల్లు తదితర › 2వ పేజీలో




మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా(కే)లో పంట పొలాల మధ్య 'రైతు బంధు'వు ఫ్లెక్సీకి పుష్పాభిషేకం చేస్తున్న రైతులు

## తెలంగాణలో కేసీఆర్‌కు జీవించే హక్కు లేదట!

ఇదీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉవాచ

ఉద్యమ నేతపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు

కేసీఆర్ కుటుంబం జనజీవన స్రవంతిలోనే లేదంటూ నోరుపారేసుకున్న ముఖ్యమంత్రి › 5

రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ శ్రేణుల ఆగ్రహం

### మోదీ బీసీ కాదు..కన్వర్టెడ్

సీఎం అయ్యాక తన కులాన్ని బీసీగా మార్చారు › 6

ప్రధాని మోదీపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

రేవంత్‌కు కులాలపై కనీస అవగాహన లేదు: బీజేపీ

### పదవి పెరిగినా బుద్ధి మారలే

- రేవంత్.. జనం ఛీకొడుతున్నా చిల్లర భాషేనా?
- సూర్యుడిపై ఉమ్మేస్తే ఏం జరుగుతదో తెలుసుకో
- మా బహిష్కరణ కాదు.. నీ నిష్క్రమణ తప్పదు
- సర్వే, రీసర్వేతో నీ దిమాక్ కరాబైనట్టుంది
- ముఖ్యమంత్రిగా ఎవరూ గుర్తిస్తలేరని ప్రేలాపనా?
- నీ నోరే నీ రాజకీయ జీవితానికి ఉరితాడైతది
- రేవంత్ వ్యాఖ్యలపై హరీశ్‌రావు నిప్పులు › 5

వీసాల రెన్యువల్

### మరింత ఆలస్యం

పునరుద్ధరణ విధానాన్ని మార్చిన ట్రంప్ సర్కారు

పర్యాటక, వ్యాపార వీసాలపైనా ప్రభావం › 7

### ఏసీబీకి చిక్కిన డీపీవో

వెంచర్ యజమానుల నుంచి 2 లక్షల లంచం

రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన గద్వాల జిల్లా పంచాయతీ అధికారి, ఓ గ్రామ కార్యదర్శి

ట్రాన్స్‌ఫార్మర్ మంజూరుకు 50 వేలు తీసుకున్న ఏడీఈ

రైతు నుంచి 12 వేలు తీసుకుంటూ పట్టుబడిన మర్రిగూడ సర్వేయర్

› 8






8,500 సర్వే నంబర్లకు

## భరోసా బ్లాక్?

ఎక్కువ భూమి ఉన్న కారణంగా పక్కన పెట్టిన సర్కార్!



- సుమారు 2 లక్షల ఎకరాల వరకు కోత
- ఆ రైతుల పేర్లపై ఉండాల్సిన దానికన్నా ఎక్కువ భూమి ఉన్నదని అనుమానం
- సర్వేకు, పాస్‌బుక్‌కూ కుదరని లెక్క
- ఈ భూమికి రైతుభరోసా వేయాలా? వద్దా? అనే మీమాంసలో ప్రభుత్వం

రైతుభరోసాలో 8,500 సర్వే నంబర్లను ప్రభుత్వం బ్లాక్ చేసినట్టు తెలిసింది. ఈ సర్వే నంబర్ల కింద సుమారు 1.5 లక్షల నుంచి 2 లక్షల ఎకరాల భూమి ఉన్నదని సమాచారం. ఈ సర్వేనెంబర్లలోని భూమి లెక్కకు, పాస్‌బుక్‌లోని వివరాలకు తేడా ఉండటం వల్లే వాటిని రైతుభరోసా వేయకుండా బ్లాక్ చేసినట్టు అధికార వర్గాలు చెపుతున్నాయి. వాటికి భరోసా వేయకుండా ఉండటమా? లేక రీసర్వే చేసి సమీక్ష తర్వాత పెట్టుబడి సాయం అందించడమా? అనేది ప్రభుత్వం తేల్చుకోలేక పోతున్నది. మరోవైపు విషయం తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. › 6

ఇప్పటికే రాలిన మట్టిపూలు

## 427

ఆదిలాబాద్‌లో

## రైతు ఆత్మహత్య

ఎకరం భూమిపై 2 లక్షలకు పైగా అప్పు

దిగుబడి రాక దిగులుతో బలవన్మరణం

గుడిహత్నూర్, ఫిబ్రవరి 14 : పంటలు సరిగా పండక, అప్పులు తీర్చే పరిస్థితి లేక తీవ్రమనస్తాపంతో ఆదిలాబాద్ జిల్లాలో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడిహత్నూర్ మండలం గర్కంపేట్‌కు చెందిన ఉయిక మాధవ్ (52) తనకున్న ఎకరం భూమిని › 2వ పేజీలో

### పంట రుణాల్లో భారీ కోత

నిరుటితో పోలిస్తే రూ.3,646 కోట్లు తగ్గుదల

ఈ ఏడాదికి 3.86లక్షల కోట్లతో రుణ ప్రణాళిక

ఫోకస్ పేపర్‌లో పొందుపరిచిన నాబార్డ్ › 6

## రీసర్వేకు 'రిపీట్' బెడద

అదే జరిగితే గణాంకాలే తారుమారయ్యే ప్రమాదం

ప్రత్యేక యాప్, సాఫ్ట్‌వేర్ లేకుండానే సర్కారు సర్వే

పక్కా ప్రణాళిక లేకుండా ముందుకెళ్తున్న ప్రభుత్వం

బీసీ సంఘాలు, మేధావుల ఆగ్రహం

ఇంటింటి సర్వేలో పాల్గొననివారి వివరాల నమోదుకు అవకాశం కల్పించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 16నుంచి 28వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్‌ను చేపడుతున్నట్టు తెలిపింది. రీసర్వే ఎలా చేయాలనే దానిపై యంత్రాంగం తర్జనభర్జన పడుతున్నది. ప్రత్యేక యాప్, సాఫ్ట్‌వేర్ లేకుండానే సర్వే చేస్తున్నందున రిపిటేషన్ బెడద పొంచి ఉన్నదని బీసీ సంఘాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి.

హైదరాబాద్, ఫిబ్రవరి14 (నమస్తే తెలంగాణ):ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఇంటింటి సర్వేను గత నవంబర్‌లో ప్రారంభించింది. తొలుత ఎన్యుమరేటర్లతో ఇండ్ల గుర్తింపు ప్రక్రియ చేపట్టింది. ఆ తరువాత స్టిక్కరింగ్ చేసిన ఇంట్లోని వారి వివరాలను నమోదు చేయించింది. సేకరించిన వివరాలను డాటా ఎంట్రీ చేయించింది. మొత్తంగా › 2వ పేజీలో



## భారత్‌నూ వదిలిపెట్టం

మాపై ఎంత సుంకం వేస్తే.. మేమూ అంతే విధిస్తాం

ప్రధాని మోదీ సమక్షంలోనే తేల్చిచెప్పిన ట్రంప్ › 7

భారత్‌కు ఎఫ్-35 విమానాలు విక్రయిస్తామని వెల్లడి

అక్రమ వలసదారులను వెనక్కు రప్పిస్తాం: మోదీ